ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 16.04.2025 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. హైదరాబాద్ కంచ గచ్చిబౌలీలో నరికివేసిన వంద ఎకరాల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ వన్యజీవుల ప్రధానాధికారిని ఆదేశించింది.

2. సింగరేణి కాలరీస్ ఒడిస్సాలో నైనీ బొగ్గు గని తవ్వకం చేపట్టడం ఆ సంస్థ విస్తరణలో ముందడుగని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు.

3. జపాన్ లోని ఒసాక వరల్డ్ ఎక్స్ పో లో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుంచి బయలుదేరి వెళ్లారు.

4. హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ CSIR పరిశోధనా కేంద్రాలు ఈనెల 22, 23 తేదీల్లో స్టార్టప్ కాన్ క్లేవ్ ను నిర్వహిస్తున్నాయి.

**SC LAND:**

హైదరాబాద్ కంచ గచ్చిబౌలీలో నరికివేసిన వంద ఎకరాల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తెలంగాణ వన్యజీవుల ప్రధానాధికారిని ఆదేశించింది. జింకలు సంచరించే ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ఆకాశ హర్మ్యాలను నిర్మించలేదని న్యాయమూర్తి బిఆర్ గవాయ్, ఏజి మసీ తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ ప్రాంతంలో ఒక్క చెట్టును కూడా కొట్టివేయరాదని ఆదేశించింది. తమ చర్యను రాష్ట్ర ప్రభుత్వం

సమర్థించుకుంటే చెట్లను నరికివేసిన స్థలంలోనే ఇందుకు కారణమైన అధికారులను తాత్కాలిక జైలులో ఉంచేలా తమను ప్రేరేపించరాదని న్యాయమూర్తి బిఆర్ గవాయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. నరికివేసిన చోట పచ్చదనం పునరుద్ధరణకు ఒక ప్రణాళికను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తరుపున వాదనలు వినిపించిన సీనియర్ అడ్వకేట్ సింఘ్వీ, శ్రావణ్ కుమార్ లకు ధర్మాసనం తెలిపింది. నిరుద్యోగం, అభివృద్ధి సమస్యకు పర్యావరణం మూల్యం చెల్లించరాదని జస్టిస్ గవాయ్ స్పష్టం చేశారు. ఈ కేసుపై తదుపరి విచారణను వచ్చే నెల 15కు ధర్మాసనం వాయిదా వేసింది.

**DESK**

**KTR**

కంచె గచ్చిబౌలి భూ వివాదం నేపథ్యంలో అటవీ ప్రాంత పరిరక్షణ , వన్యప్రాణుల సంరక్షణకు సంబంధించి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు స్వాగతించారు. పర్యావరణ ఉద్యమకారులకు ఈ తీర్పు గొప్ప విజయ మని సామాజిక మాధ్యమం వేదికగా ఆయన పేర్కొన్నారు. రేవంత్ ప్రభుత్వం కంచ గచ్చిబౌలి భూములను ప్రైవేట్ పార్టీకి తాకట్టు పెట్టి.. ఆర్థిక అవకతవకల కు పాల్పడే అవకాశం ఉందని సుప్రీంకోర్టు నియమించిన కేంద్ర సాధికారిక కమిటీ సిఫారసు చేయడాన్ని తారక రామారావు స్వాగతించారు.

X

**BHATTI - SINGARENI:**

ఒడిస్సా లోని సింగరేణి బొగ్గు గనుల సంస్థ నైనీ బొగ్గు గని తవ్వకాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఈరోజు హైదరాబాద్ నుంచి దృశ్య మాధ్యమం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 136 సంవత్సరాల చరిత్ర గల సింగరేణి సంస్థలో మొదటి సారిగా ఇతర రాష్ట్రంలో సంస్థ బొగ్గు తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. దీంతో సింగరేణి ప్రపంచ విస్తరణ నూతన శకం ప్రారంభమైందని అన్నారు. ఒడిస్సాలో సింగరేణి బొగ్గు తవ్వకం ప్రారంభించడం యావత్ తెలంగాణకు సంతోషకరమని భట్టి విక్రమార్క అన్నారు.

సింగరేణి బొగ్గు గనుల సంస్థ విస్తృతమైన విస్తరణలో నైనీ బొగ్గుగని తవ్వకం మొగదటి అడుగని కూడా ఉప ముఖ్యమంత్రి చెప్పారు.

**PN**

**CM JAPAN:**

జపాన్ లో 7 రోజుల అధికార పర్యటనకై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బయలుదేరి వెళ్లారు. తన పర్యటన కాలంలో ఆయన రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానిస్తారు. టోక్యో, మౌంట్ ఫుజీ, వొసాక, హిరోషిమాలలో ఈనెల 22వ తేది వరకు పర్యటిస్తారు. ఆయన వెంట అధికారిక ప్రతినిధి బృందం కూడా ఉందని ముఖ్యమంత్రి కార్యాలయం ఉందని ఒక అధికారిక ప్రకటనలో తెలిపారు. వొసాక వరల్డ్ ఎక్స్ పో 2025లో తెలంగాణ పెవిలియన్ కు ఆయన ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులను రాబట్టే లక్ష్యంతో చేపట్టిన ఈ పర్యటనలో రేవంత్ రెడ్డి జపాన్ కు చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిపేత్తలు, పలు కంపెనీల ప్రతినిధులతో సమావేశాలు జరుపుతారు.

**PN**

**రాజీవ్ యువ వికాసం**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెటిటన  రాజీవ్ యువ వికాసం పథకంతో యువత జీవితాల్లో మార్పు వస్తుందని,  వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈరోజు హైదరాబాద్‌లోని జ్యోతిరావు ఫూలే ప్రజా భవన్లో యువవికాసం పథకం అమలుపై బ్యాంకర్లతో ఉప  ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించారు. రాజీవ్ యువ వికాసాన్ని ఓ సాధారణ పథకంగా పరిగణించవద్దని  , మానవీయ కోణంలో  ఆలోచించి ఈ పథకానికి రూపకల్పన చేశామని తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో స్వయం ఉపాధి పథకాలకు పెద్ద మొత్తంలో ఏ ప్రభుత్వమూ కేటాయింపులు చేయలేదని అన్నారు.

**పీఎస్**

**TG-ED RAIDS:**

మనీ లాండరింగ్ కేసులో సురానా గ్రూప్ , సాయి సూర్య డెవలపర్ సంస్థల కార్యాలయాల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ - ఈడీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ , సికింద్రాబాద్ జంట నగరాల్లోని జుబ్లీహిల్స్ , బోయిన్పల్లి ప్రాంతాల్లో రెండు గ్రూపుల ఆస్తులను ఈడీ వేర్వేరుగా సోదా చేస్తోంది. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం , ప్రాజెక్టులను సమయానికి పూర్తి చేసి వినియోగదారులకు అందించడంలో సాయి సూర్య డెవలపర్స్ విఫలమైంది. ఈ నేపథ్యంలో ఈ సంస్థపై పలు క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ సంస్థ అభివృద్ధి చేసిన గ్రీన్ మెడోస్ వెంచర్ మోసానికి సంబంధించి దాని యజమాని సతీష్ చంద్ర గుప్తాపై కేసు నమోదైంది.

----MSL

**SLBC:**

నాగర్ కర్నూల్, దోమలపెంట **SLBC** సొరంగంలో మృతుల వెలికితీత కోసం మరో 50 మీటర్ల మట్టి తొలగింపు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ గ్రామంలో ప్రత్యేకాధికారి శివశంకర్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సింగరేణి గనుల సహాయ రక్షణ ప్రతినిధులు, ఎస్ డి ఆర్ ఎఫ్, దక్షిణ మధ్య రైల్వే, సొరంగ కాంట్రాక్టర్ జెపి కంపనీ సీనియర్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం శివశంకర్ మీడియాతో మాట్లాడుతూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ బృందాలతో సహాయ రక్షణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు.

**PTC, NK**

**BREAK**

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరి న్ని updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్" handle @ air news_hyd ను ఫాలో అవండి. AIR News Hyderabad YouTube Channel ను సబ్ స్క్రైబ్ చేయండి.

**START UP:**

హైదరాబాద్ లోని కేంద్ర ప్రభుత్వ CSIR పరిశోధన కేంద్రాలు ఈనెల 22, 23 తేదీల్లో స్టార్టప్ కాన్ క్లేవ్ నిర్వహిస్తుంది. భారత రసాయన సాంకేతిక పరిజ్ఞాన సంస్థ IICT, జాతీయ భూ పరిశోధన సంస్థ NGRI, సెల్యులర్ మాల్క్యులర్ బయాలజీ సంస్థ CCMB సహకారంతో ఈ సదస్సు జరుగుతుంది. ఈ సందర్భంగా CSIR, IICT డైరెక్టర్ శ్రీనివాసరెడ్డి ఈ మధ్యాహ్నం విలేకరులతో మాట్లాడుతూ... ఈ సదస్సును కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభిస్తారని, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తదితర ప్రముఖులు హాజరవుతారని చెప్పారు.

**సౌండ్ బైట్ ... శ్రీనివాస రెడ్డి**

ఈ సందర్భంగా NGRI డైరెక్టర్ ప్రకాష్ కుమార్ మాట్లాడుతూ... ఈ అంకుర పరిశ్రమలు ఆత్మ నిర్భర్ భారత్ సాధనకు, ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు దోహదపడతాయని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించే ఒక ప్రదర్శనలో 70 అంకుర పరిశ్రమలు పాల్గొంటాయి. చాలా వరకు అంకుర పరిశ్రమలు జీవ శాస్త్రాలు, రసాయన సాంకేతిక పరిజ్ఞానం, జీవ ప్లాస్టిక్ కు సంబంధించినవని CCMB డైరెక్టర్ వినయ్ కుమార్ తెలుపుతూ

**సౌండ్ బైట్ ... వినయ్ కుమార్**

**MSL**

**OATH:**

ఎమ్మెల్యే కోటా కింద ఎమ్మెల్సీగా ఎన్నికైన బిఆర్ఎస్ సీనియర్ నేత దాసోజు శ్రవణ్ కుమార్ ఈరోజు శాసనమండలి లో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. ఉప ఛైర్మన్ బండ ప్రకాష్, మండలి ప్రతిపక్షనేత మధుసుధనాచారి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ తారక రామారావు, సీనియర్ నేతలు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి, తదితరులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

**PN**

**సిరిసిల్ల జిల్లా కలెక్టర్**

రైతులు కష్టపడి పండించిన ధాన్యానికి మద్దతు అందించేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జిల్లాలోని ఎల్లారెడ్డిపేట మండలం బొప్పపూర్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడుతూ...

**సౌండ్ బైట్ ... జిల్లా కలెక్టర్**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**WEATHER**

తెలంగాణలో కొన్ని ప్రాంతాల్లో వచ్చే మూడు రోజుల్లో ఉరుములు , మెరుపులతో కూడిన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే రెండు , మూడు రోజుల్లో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరగవచ్చని తెలియజేసింది. గడిచిన 24 గంటల్లో మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో వడగళ్ల వాన, మరికొన్ని చోట్ల వర్షాలు కురిశాయి.

PN

**దుబాయ్**

దుబాయ్ లో ఈ నెల 11న జరిగిన దాడిలో రాష్ట్రానికి చెందిన ఇద్దరు కార్మికులు మృతి చెందారు. మరణించిన వారు నిర్మల్ జిల్లా సోన్ గ్రామానికి చెందిన ప్రేమ్ సాగర్ , జగిత్యాల జిల్లాకు చెందిన సర్గం శ్రీనివాస్ గా గుర్తించారు. దుబాయ్ లోని ఆల్ కోస్ -2 ప్రాంతంలో వీరిద్దరూ ఒక బేకరీలో పనిచేస్తున్నారు. ప్రేమ్ సాగర్ కి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. దుబాయ్ లో ఉన్న మృతదేహాల ను త్వరగా ఇండియా రప్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని స్థానక MLA మహేశ్వర్ రెడ్డి తెలిపారు. సర్గం శ్రీనివాస్ ధర్మపురి

మండలం దమ్మన్నపేట గ్రామ నివాసి.    కాగా,  ఈ వార్తతో ఆ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

**పీటీసీ. జగిత్యాల, నిర్మల్**

## IPL

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు, రాజస్థాన్ రాయల్స్ జట్టు తో  ఆడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. కాగా       నిన్న రాత్రి చండీగఢ్‌లోని మహారాజా యదవీంద్ర సింగ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో పంజాబ్ కింగ్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు పై 16 పరుగుల తేడాతో విజయం సాధించింది.

NSD

**జిల్లా కేంద్రంలో కలెక్టర్ పర్యటన**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్సిపాలిటీ పరిధిలోని మిషన్ కాంపౌండ్ ఏరియా   ,  బీసీ కాలనీ,  ఎండబెట్లలో జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీల ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.  నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించారు. నీటి ట్యాంకులు  ,  పైపులైన్లు, ఇతర నీటి సరఫరా సంబంధిత మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

పిటిసి, నాగర్ కర్నూల్

**ఎండ్**

ఆకాశవాణి  ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం. తిరిగి   రాత్రి 7 గంటల 05  నిమిషాలకు జాతీయ వార్తలు వింటారు.

SDP:HR (Released at 16:34) PAGE NO: 01

**STARTUP:** The Hyderabad based CSIR laboratories will be organising the Start-up Conclave on 22nd and 23rd of this month in Hyderabad. The CSIR - Indian Institute of Chemical Technology ( IICT) in coordination with the CSIR- NGRI and CSIR- CCMB is organising the conclave. Addressing the media conference in this afternoon, CSIR- IICT Director Srinivasa Reddy informed that Science and Technology Minister Dr Jitender Singh will be inaugurating the conclave and Union Minister Kishan Reddy will be visiting the conclave on the following day. The IICT director said the conclave is aimed at facilitating collaboration between research institutions and start-ups, and promote entrepreneurship, **(Soundbite-Srinivasa Reddy Telugu)** CSIR - NGRI director Prakash Kumar and CSIR-CCMB director Dr Vinay K Nandicoori said start-ups will contribute to Atmanirbhar Bharat and self sustenance in economy and the field of science. An Exhibition to be organised at the conclave, will be displaying about 70 start-ups. It will be open to public on the two days. Dr Vinjay Nadicoori said most of the start-ups will be relating to live sciences and Chemical technologies including bio-plastics. **( Soundbite- Dr Vinay- Telugu) M**SL 16

**SC-LAND:** The Supreme Court today directed Telangana Wildlife Warden to take immediate steps to protect wildlife affected by destruction of 100 acres of Kancha Gachibowli "forest" area, stating the State Government cannot have "high-rises in the company of deer." A Bench of Justices B.R. Gavai and A.G. Masih made it clear to the Telangana Government that not a single tree more must be felled in the area. Justice Gavai said the State would be inviting an order from the apex court to send its officials responsible for the deforestation to a temporary jail in the "very same spot" destroyed by bulldozers if it dared to justify the destruction. Justice Gavai said that better course would be to come up with a plan to restore the forest while addressing senior advocate A.M. Singhvi and advocate Sravan Kumar, for the State of Telangana. Singhvi agreed with the court that the first task was now to restore the forest. "Have you removed the bulldozers?" Justice Gavai asked. Mr. Singhvi said there were now "unemployed bulldozers". Justice Gavai said the court wanted employment and development, but not at the cost of the environment. The Bench gave State four weeks while listing the case on May 15. DESK 15

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN 16th APRIL, 2025**

**SDP:HR (Released at 16:41) PAGE NO: 02**

**WEATHER:** Thunderstorm accompanied with lightning and gusty winds is likely to occur at isolated places in Telangana during the next 72 hours, Meteorological

Centre said in its daily weather report that maximum temperatures are likely to rise by 2-3 degrees celsius in Telangana during next three days. As per media reports, hail storm occurred at isolated places in Mahbubnagar and Nalgonda districts of the State during the last 24 hours. Rain occurred at a few places in Telangana during the same period. The highest maximum temperature of 42.4 degrees Celsius was recorded at Nizamabad in the State yesterday, the report added. PN 8

**KTR:** Bharat Rashtra Samithi (BRS) Working President KT Rama Rao has welcomed the Supreme Court’s directive to restore the forest area in Kancha Gachibowli land issue and its instruction to the Telangana government to ensure the protection of wildlife in the region through its Chief Wildlife Warden. He termed the verdict as a major victory for environmental advocates, in a post on social media platform X (formerly Twitter). The BRS party also welcomed the recommendation of the Supreme Court's Central Empowered Committee (CEC), which noted potential financial irregularities in the alleged mortgaging of Kancha Gachibowli land to a private entity by the Revanth Reddy-led government. X 9

**TG -ED RAIDS:** Sleuths of the Enforcement Directorate have been conducting raids since morning on Surana Group and Sai Surya Developers in Hyderabad in a money laundering case. The ED is searching the properties of the two groups separately at Jubilee Hills and Bowenpally areas in the twin cities of Hyderabad and Secunderabad. As per the official sources, the Sai Surya Developers have a history of criminal cases against them for failing to deliver ventures on time. Its owner Satish Chandra Gupta was booked for Green Meadows venture fraud for which Mahesh Babu was the brand ambassador. -----MSL 8

**INCOME TAX BILL:** The Select Committee of Lok Sabha on the new Income Tax Bill - 2025 today held a meeting at the Parliament House in New Delhi. The 31-member panel is headed by BJP MP Baijayant Panda. The Committee will submit its report on the first day of the Monsoon session of Parliament. The Income-Tax Bill 2025 aims at consolidating and amending the law relating to income tax. It was introduced in the Lok Sabha during the first-half of Budget session of Parliament. Later the draft law was refered to the Select Committee of the House. NSD 8

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 16th APRIL, 2025**
**SDP:HR (Released at 16:52) PAGE NO: 03**

**CM-JAPAN:** Telangana Chief Minister A Revanth Reddy left on a seven-day tour to Japan yesterday to seek investment for the State. During the tour, Revanth-led official delegation will visit Tokyo, Mount Fuji, Osaka and Hiroshima till 22nd of

this month, an official release from CMO said today. As part of the visit, the Chief Minister will inaugurate "Telangana Pavilion" at Osaka World Expo 2025. Aiming to attract huge investments , the Chief Minister delegation will meet leading company managements, industrialists, and several representatives of Japan.PN 7

**SLBC:** The excavation of soil in the Srisailam Left Bank Canal tunnel rescue operation will continue for another 50 mt, as efforts to remove rocks have been accelerated. Special Officer Shivshankar Loteti held a review meeting today at the SLBC tunnel site in Domalapenta village in Nagarkurnool district. The meeting included representatives from Singareni Mines Rescue, SDRF, South Central Railway, the tunnel contractor Jaypee Company's Senior Project Engineer and other senior officials, an official statement said. Speaking after the review, Shivshankar Loteti stated that rescue operations are being carried out in full coordination between Central and State government teams. PTC/NK 9

**OATH:** Senior BRS leader Dasoju Sravan Kumar, elected as MLC under the MLA quota, took oath in the Telangana Legislative Council today. During the ceremony the Council Chairman Gutha Sukhender Reddy administering the oath. Deputy Chairman Banda Prakash, Opposition leader in the Council S Madhusudhana Chari, BRS working president KT Rama Rao, senior leaders Harish Rao, P Sabitha Indra Reddy, Talasani Srinivas Yadav, Mohd Mahmood Ali, T Padma Rao and several other elected representatives, attended the event. PN 7

**BHATTI-SINGARENI:** Telangana's Deputy Chief Minister Bhatti Vikramarka Mallu virtually inaugurated the Singareni Collieries Naini coal block in Odisha from Mahatma Jyoti Rao Phule Praja Bhavan in Hyderabad. Speaking on the occasion, Bhatti Vikramarka stated that for the first time in its 136-year history, Singareni Collieries Company Limited (SCCL) is beginning mining operations in another State, marking a golden chapter in its history. The commencement of the Naini mine in Odisha signifies Singareni's entry into a new era of global expansion.He said that opening a mine in Odisha is a moment of happiness not just for Singareni but for the entire state of Telangana. He described the Naini coal block inaugurated today as the first step in Singareni's broader expansion. PN 10



**NOTICE:** The Cyberabad police issued a notice to senior IAS officer and Principal Secretary of Youth Advancement Smita Sabharwal for reposting an image related to Kancha Gachibowli land near Hyderabad Central University (HCU) on social media. The notice was served to the IAS officer under Section 179 of Bharatiya Nagarik Suraksha Sanhita (BNSS). An AI-generated Ghibli

image was reposted on social media by her. The Telangana police are issuing notices to all those who posted Ghibli images related to the HCU issue. DESK 7

**DAY IPL:** In IPL T20 Cricket, Delhi Capitals will face Rajasthan Royals in Delhi this evening. Punjab Kings defeated Kolkata Knight Riders by 16 runs in Chandigarh last night. Yuzvendra Chahal of Punjab Kings was the standout performer, claiming 4 wickets. He was adjudged Player of the Match. NSD 4

**HEADLINES**

1. The Supreme Court directs Telangana Wildlife Warden to take immediate steps to protect wildlife affected by destruction of 100 acres of Kancha Gachibowli "forest" area."
2. Deputy Chief Minister Bhatti Vikramarka Mallu says Singareni Collieries mining in Naini coal block in Odisha is first step towards its border expansion.
3. Chief Minister Revanth Reddy leaves for Japan to participate at Osaka World Expo 2025.
4. The Hyderabad based Central government CSIR laboratories to hold Start-up Conclave on 22nd and 23rd of this month in Hyderabad.

**ORDER**

SC LAND – KTR - BHATTI SINGARENI – CM JAPAN – SLBC – INCOME TAX BILL

**BREAK**

TG ED RAIDS – OATH – STARTUP – WEATHER – NOTICE – IPL – OTHER ITEMS IF ANY…